పట్టిక 2

**టీకాలు వేసే పద్ధతి**

| వయస్సు (రోజుల్లో) | టీకా రకం | మోతాదు | పద్ధతి |
|---|---|---|---|
| 1 | మారెక్స్ రోగము | 0.20 మి.లీ. | ఇంజక్షను ద్వారా |
| 7 | కొక్కెర తెగులు (లసోట) | ఒక చుక్క | కళ్ళలో |
| 15 | గంబోరో (మధ్యంతరపు) | ఒక చుక్క | కళ్ళలో |
| 28 | కొక్కెర తెగులు (లసోట) | ఒక చుక్క | కళ్ళలో |

**ఈ కోళ్ళ లభ్యత:**

ఫలదీకరణము చెందిన గ్రుడ్లు: పని దినాల్లో డబ్బు చెల్లించి గ్రుడ్లను ఈ డైరెక్టరేట్ నుండి పొందవచ్చును. వీటికి పొదగడానికి వుంచేంతవరకు చల్లటి ప్రదేశంలో జాగ్రత్త పరచాలి. ఒక్కదేశివాళీ కోడికి 10-12 వరకు కృషిబ్రో గ్రుడ్లను పొదగడానికి వుంచవచ్చును.









ఒక రోజు వయస్సు గల కోడి పిల్లలు: వీటిని పొందడానికి డబ్బును అడ్వాన్సు రూపంలో జమ చేయవలెను. ఈ అడ్వాన్సును డి.డి. రూపంలో డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్, రాజేంద్రనగర్, హైదరాబాద్ 30 పేరున పంపించవలెను. సప్లయికి సంబంధించి పూర్తి సమాచారము కొరకు కొనుగోలు దారులు తమ పూర్తి చిరునామా మరియు ఫోను నెంబరు యివ్వవలెను. డి.డి. లభించిన తరువాత కొనుగోలుదారుడికి కోడి పిల్లల సప్లయికి సంబంధించి నిర్దిష్టమైన తారీఖు తెలియజేయబడుతుంది. ఆ తరువాత రైతులు డైరెక్టరేట్ నుండి తమ కోడి పిల్లలను తీసుకొనవచ్చును. పూర్తి వివరాల కొరకు సంస్థ యొక్క వెబ్‌సైట్ **www.pdonpoultry.org** ను చూడగలరు.




ఇతర వివరాలకు

**కోళ్ళ పరిశోధనా సంచాలనాలయం**

రాజేంద్రనగర్, హైదరాబాద్ - 530 030

ఫోన్: 040-24017000/24015651, ఫ్యాక్స్: 040-24017002

హేచరీ: 040-24018687

ఈమెయిల్: pdpoult@nic.in, www.pdonpoultry.org


# కృషి బ్రో







రంగు రంగుల బ్రాయిలర్ కోడి

కోళ్ళ పరిశోధనా సంచాలనాలయం

వ్యాపార ధృక్పధంతో సాగే కోళ్ళ పెంపకంలో అధికంగా తెల్లటి రంగు గల బ్రాయిలర్ కోళ్ళను పెంచటం జరుగుతున్నది. ఈ బ్రాయిలర్ కోళ్ళు 35 రోజులలోనే సుమారు 1.8-2.0 కిలోల బరువు పెరుగుతాయి. అయినప్పటికి మనదేశంలో వివిధ ప్రాంతాల్లో విభిన్న రంగుల ఈకలు గల కోళ్ళకు ఆదరణ ఎక్కువగా ఉన్నది. రంగు రంగుల ఈకలున్న కోళ్ళు మన నాటు కోడిని పోలి ఉండటం చేత, అటువంటి కోళ్ళు గ్రామీణ, గిరిజన, పల్లె ప్రాంతాలలోనే కాక బ్రాయిలర్ మాంసం విరివిగా లభించే పట్టణ ప్రాంతాలలోనూ అధిక గిరాకీ ఉంది. తెల్లటి కోళ్ళతో పోలిస్తే రంగుల ఈకలు గల కోళ్ళు చూడటానికి అందంగా వుంటాయి. దేశవాళీ కోళ్ళను పోలి ఉండే వీటి సహజ స్వరూప ఆకర్షణ వల్లను, సాంస్కృతిక మరియు ధార్మికపరమైన కారణాల వల్లను ఇటువంటి కోళ్ళకు ఎక్కువ ఆదరణ లభిస్తున్నది. సాధారణంగా తెల్లటి బ్రాయిలర్ కోళ్ళతో పోలిస్తే రంగుల బ్రాయిలర్ కోళ్ళు అధిక ధరకు అమ్ముడు పోతాయి. తొందరగా పెరిగినప్పటికి వ్యాపారపరమైన బ్రాయిలర్ కోళ్ళకు రోగాలు అతి సులువుగా సంక్రమించే అవకాశాలుండటం కారణంగా వాటికి పరిస్థితుల కనుగుణంగా పోషణకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవలసి వుంటుంది. మరోవైపు మధ్యస్థమైన బరువుతూగే రంగుల బ్రాయినర్ కోళ్ళు భారతదేశంలో అత్యధిక ప్రాంతాల్లో ఎలాంటి కాలంలో అయినను ఎంతటి ప్రతికూల పరిస్థితులలో అయినను సాఫీగా బ్రతుకగల్గుతాయనే విషయాన్ని గమనించడం జరిగింది. ఈ విషయంలో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి దేశంలో వ్యవసాయాభివృద్ధి కొరకై అనేక పరిశోధనా కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగింది. దీనిలో భాగంగా సమశీతోష్ణ పరిస్థితుల్లో పెంచుకోవడానికి అనుకూలమైనవిగా వుండి ఎక్కువ రోజుల వరకు బ్రతక కలిగే సామర్థ్యం గల కోళ్ళను ఉత్పత్తి చేయడం జరిగింది. ప్రాజెక్ట్ డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ వారు రూపొందించిన సంకరజాతి "కృషి-బ్రో" కోళ్ళు, కోళ్ళ జాతుల్లో ప్రముఖమైనవి. ఈ కోళ్ళ బరువు పెరగడానికై వీటి మగ మరియు ఆడ పైతృక కోళ్ళను కొన్ని తరాల వరకు అభివృద్ధి పర్చడం జరిగింది. మగ కోళ్ళను మంచి శరీర సౌష్టవం కొరకు, ఆడ కోళ్ళను ఎక్కువ గ్రుడ్లను పొదగ గలిగే సామర్థ్యం వుండే విధంగా తయారు చేయడంపై శ్రద్ధ వహించడం జరిగింది. ఆడ మరియు మగ పైతృక కోళ్ళ అవధిక సంకరణతో ఉద్భవించిన కోళ్ళనే "కృషి-బ్రో" అని అంటారు. అవి ఆరువారాల వయస్సు వరకు సుమారు 3 నుంచి 3.3 కేజీల దాణాను తిని 1500 గ్రాముల బరువును తూగుతాయి.







పట్టిక-1 **కృషిబ్రో కోళ్ళ ముఖ్య లక్షణాలు**

| | | |
|---|---|---|
| శరీర బరువు (గ్రా) | ఒక రోజులో బరువు | 40 |
| | ఆరు వారాలో | 1500 |
| | ఏడు వారాలో | 1800 |
| మరణాలు | ఆరు వారాలో | 3% కంటే తక్కువ |
| | ఏడు వారాలో | 3% |
| డ్రెస్సింగ్ శాతం | ఆరు వారాలో | 71 |
| | ఏడు వారాలో | 72 |
| దాణా పరివర్తన నిష్పత్తి దాణా వినియోగం | ఆరు వారాలో | 2.1 |
| | ఏడు వారాలో | 2.2 |

**కృషి- బ్రో యొక్క ఆకర్షణీయమైన లక్షణాలు:**

- తగిన బరువు
- విభిన్న రంగుల ఈకలు
- ఎక్కువ కాలం బ్రతక గలిగే సామర్థ్యం
- దాణాపై తక్కువ ఖర్చు
- సమశీతోష్ణ మరియు ప్రతికూల పరిస్థితుల్లోను పెంచుకోవడానికి అనువుగా వుంటాయి.





## యాజమాన్యం

కృషిబ్రో కోళ్ల ఈకలు వివిధ రంగుల్లో ఆకర్షణీయంగా వుంటాయి. ఇవి సమశీతోష్ణ పరిస్థితుల్లో పెంచుకోవడానికి అనుగుణంగా వుంటాయి. వీటిని పిల్ల దశలో ప్రారంభపు నాలుగు వారాల వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పెంచవలెను. ఆ తరువాత మార్కెట్టుకు తరలించే సమయం వరకు తగినంత వెలుతురు ప్రసాదించవెను. ఈ కోళ్ళను పెంచేటప్పుడు తగు సమయంలో వీటికి మారెక్స్, కొక్కెర మరియు గంబోరో వంటి రోగాలు సోకకుండా టీకాలు వేయిస్తూ వుండవలెను. వీటికి ఎల్లప్పుడు స్వచ్ఛమైన త్రాగునీళ్ళు అందుబాటులో వుంచవలెను. ఆరంభంలో 4 రోజుల వరకు త్రాగునీళ్ళలో యాంటి బయోటిక్స్ కలిపి ఇవ్వవలెను. ఈ కోడి పిల్లలకు మొదటి రోజున నీటిలో కొద్దిగా లవణ మిశ్రమం లేదా వత్తిడికి తట్టుకునే మందులను తప్పనిసరిగా నీటిలో కలిపి యివ్వాలి. ఆరు వారాల వయస్సు వరకు వీటి బ్రతక కలిగే సామర్థ్యం 97% వరకు ఉంటుంది. ఇవి కొక్కెర మరియు గంబోరో వంటి యితరర సాధారణ సంక్రమిత వ్యాధుల నుండి తట్టుకునే విధంగా అధిక రోగ నిరోధక శక్తిని కలిగి వుంటాయి. అయినను వీటికి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలి.

## బ్రూడర్లు:

గాలి, వెలుతురు పుష్కలంగా ఉండే గదులలో, పాకలలో బ్రూడింగ్ చేయాలి. పిల్లలు రాక ముందు (1-2 రోజులు) నేల పై లిట్టరు అంటే వేరుశెనగపొట్టు / వరిపొట్టు / రంపపు పొట్టును 2 - 3 అంగుళాల మందంగా పరచాలి. ఈ లిట్టరు కోడిపిల్లలు తినకుండా, లిట్టరు పై కాగితాలు పరిచి, వాటిపై మధ్యలో బ్రూడరును, దాని చుట్టూ సమానంగా అవసరమైనన్ని నీటి మరియు దాణా తొట్టెలను అమర్చాలి. కోడిపిల్లలు బ్రూడర్ నుండి దూరంగా వెళ్లకుండా 2 - 3 అడుగుల దూరంలో రేకులను అమర్చాలి. బ్రూడర్‌లో కరెంట్ బల్బుల సహాయంతో ప్రతి కోడికి 2 వాట్టుల చొప్పున వేడి ఇవ్వాలి. బ్రూడర్ స్థలం అంతటా కోడి పిల్లలు తిరిగినట్లుయితే వాటికి సరిపోయిన వేడి లభిస్తున్నదని అర్థం. బల్బుల సంఖ్య మరియు బ్రూడరు ఎత్తును సవరిస్తూ కోడిపిల్లలను అవసరమయిన వేడినందివ్వాలి.

## దాణా:

మార్కెట్‌లో లభించే ఇతర వ్యాపారపరమైన బ్రాయిలర్ కోళ్ళతో పోల్చితే ఈ కృషి-బ్రో కోళ్ళ తక్కువ పోషక విలువలు గల దాణా తిని ఆరోగ్యంగా పెరుగుతాయి. ఇంతే కాకుండా వీటిని స్థానికంగా లభించే దాణా పదార్థాలను మరియు తక్కువ ధరలకు లభించే పోషక పదార్థాలను ఇచ్చి పెంచుకొనవచ్చును. మార్కెట్టుకు తరలించే వయస్సు వచ్చేంత వరకు అనుకూలమైన శరీరపు బరువు రావడానికి 2700 కి. కేలరీల శక్తి మరియు 18.5% మాంసకృతులతో మధ్యస్థ పోషక విలువ కలిగిన దాణా ఇస్తే సరిపోతుంది. దీని ద్వారా దాణాపై అయ్యే వ్యయాన్ని ఆదా చేస్తూ అధిక లాభాలు పొందవచ్చును.